
Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.02.131.4

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:2(6), February: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2022
Publication Date:10th March 2022
Publisher: Sucharitha Publication, India

దాశరథి అగ్నిధార – సామాజిక, రాజకీయ చైతన్యం

డా. రాపోలు శ్రీనివాస్,
తెలుగు సహాయాచార్యులు, తారా ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), సంగారెడ్డి, తెలంగాణా రాష్ట్రం.
సెల్: 9848050694 Email: srinivas.rapolu42@gmail.com

వ్యాస సంగ్రహం

మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల ప్రసిద్ధ విప్లవ కావ్యమైన 'అగ్నిధార'లోని సామాజిక, రాజకీయ చైతన్య కోణాలను ఈ వ్యాసం విశదీకరిస్తుంది. నిజాం నిరంకుశ పాలనకు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలలో విప్లవ చైతన్యాన్ని రగిలించిన దాశరథి కవిత్వాన్ని ఇందులో చర్చించారు. జైలు జీవిత అనుభవాల నేపథ్యంలో వెలువడిన 'అగ్నిధార' కావ్యంలో విప్లవాగ్ని (అంగారం)తో పాటు శృంగారం, జాతీయ భావాలు, గాంధేయ స్ఫూర్తి, శ్రామిక పక్షపాతం, మరియు తెలంగాణ రైతాంగ పోరాట తత్వం ఎలా సమ్మిళితమై ఉన్నాయో ఈ వ్యాసం సమగ్రంగా వివరిస్తుంది.

ఐదు కీలక పదాలు: దాశరథి అగ్నిధార - సామాజిక, రాజకీయ చైతన్యం - నిజాం నిరంకుశత్వం - విప్లవం - జాతీయ భావాలు - శృంగారం - తెలంగాణ పోరాట సాహిత్యం

ఉపోద్ఘాతం:

జీవితకాలమంతా తిమిరంతో సమరం చేసిన కవియోధుడు దాశరథి. ఆయన తెలంగాణను దోపిడిచేసే దుష్టశక్తుల మీద ‘అగ్నిధార’ కురిపించాడు. అమాయకులైన తెలంగాణ ప్రజలను చైతన్యం చేయడానికి పాటలు పాడాడు. ‘తెలంగాణము రైతుదే’ అని ఎలుగెత్తి చాటాడు. దాశరథి పీడిత ప్రజల వాణికి తన గొంతును ‘మైక్’గా అమర్చాడు. అన్యాయం, దౌర్జన్యం, దోపిడి, మొదలైన వాటిని ఆదరించే ప్రభుత్వం మీద తిరుగుబాటు చేశాడు. నిజామును తరతరాల బూజుగా అభివర్ణించాడు. రాచరికపు కబంధ హస్తాలనుండి తెలంగాణ విముక్తికి అక్షరయోధుడుగా పోరాడాడు.

దాశరథి గ్రామాలలో ప్రజలు పడే బాధలను చూశాడు. రకరకాల పన్నులను చెల్లించలేక, వెట్టి చాకిరితో నిలువునా కుంగిపోతూ, ఆకలికి మాడిపోయే నిరుపేదల కన్నీటి బ్రతుకులను చూసి దాశరథి గుండె పరితపించింది. పేదల బాధలను చూసి చలించి, దుర్మార్గులైన భూస్వాముల, జాగీర్దార్ల అత్యాచారాలు, నిజాం తాబేదార్లు సాగించే హింసాకాండను, వాళ్ళు అనుభవించే అక్రమ భోగభాగ్యాలు దాశరథి సహించలేకపోయాడు. దౌర్జన్యాలన్నింటికి మూలమైన నిజాం నిరంకుశత్వం పట్ల ద్వేషం పెల్లుబికింది. అతని హృదయం అగ్నిగోళమై మండింది. అతని ఆగ్రహం కట్టలు తెంచుకొని అగ్నిధారగా ప్రవహించింది.

ఒకనాడు పళ్ళుతోముకోవడానికి ఇచ్చే బొగ్గుతో దాశరథి జైలుగోడమీద

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:2(6), February: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2022
Publication Date:10th March 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.02.131.4

"ఓ నిజాము పిశాచమా! కానరాడు
నిన్నుబోలిన రాజు మాకెన్నడేని;
తీగెలను తెంపి అగ్నిలో దింపినావు
నా తెలంగాణ, కోటిరత్నాల వీణ."

అనే పద్యం రాశాడు. జైలు అధికారులు ఆ పద్యాన్ని వెంటనే చెరిపేయగా, దాశరథి మిత్రుడు వట్టికోట ఆళ్వారుస్వామి ఆ పద్యాన్ని వేర్వేరు గోడల మీద మళ్ళీ మళ్ళీ రాసేవాడు.

అగ్నిధార

దాశరథి అచ్చైన పుస్తకాలలో మొట్టమొదటిది 'అగ్నిధార'. ఇందులో 49 కవితలున్నాయి. అగ్నిధార అనేపేరును కొందరు ఆక్షేపించగా అగ్ని అనేది చైతన్యానికి సంకేతమనీ, ఆ చైతన్యం ఒక మానవుని హృదయంలో నుండి ఇంకొకరి లోనికి ప్రవహించి, ఇలా జాతినంతటినీ ఏక సూత్రాన బంధిస్తుందనీ వాదించేవాడు దాశరథి. 'అగ్నిధార'లోని ఖండికలు చాలావరకు దాశరథి జైలు జీవితంలోను, జైలులోనించి వెలువడిన కొత్తలోనూ రాసినవి. నిజాం రాష్ట్రంలో ప్రభుత్వ నిరంకుశత్వం, ప్రజల అగచాట్లు, భారత స్వాతంత్ర్యం, భారత సైన్యాల ప్రవేశం, నైజాం ప్రభుత్వ పతనం - ఇవన్నీ ఈ రచనకు పునాదులు. అయితే వీటితోపాటు అంతర్వాహినిగా కొంత శృంగారం వెలువడక పోలేదు. ఉర్దూకవి మిత్రులలో మఖ్దూం మొహీయుద్దీన్ ఎంత విప్లవకవియో అంత శృంగారకవి. మఖ్దూం మొహీయుద్దీన్ రచనలోని సైనికుడు యుద్ధరంగంలో పోరాడుతూ కూడా అప్పుడప్పుడూ తన ప్రియురాలి అందమైన కళ్ళను తలచుకుంటాడు. క్రాంతిని ప్రబోధించే ఎందరో కవులు కమ్మని శృంగారం రాశారు. కరకు నైజాం సిపాయిలను ఎదిరిస్తూ అరణ్యాలలో తిరుగుతున్నప్పుడు, జైల్లోనూ దాశరథికి ఊళ్ళో నదికి మంచినీళ్లు తీసుకుపోవడానికి వచ్చే పచ్చని అమ్మాయి, తలపులో మెదలుతుండేది.

మహాకవి "ఇక్బాల్" రాసిన ఒక విప్లవగీతంలో - 'ఏ పొలమున నిరుపేదకు దొరకదొ తిండి / ఆ పొలమునగల పంటను కాల్చేయండి' అనే పద్యపాదం ఒకటుంది. అది చదువుతున్నప్పుడల్లా దాశరథికి హృదయం ఉద్రేకంతో పొంగి పోయేది. కాస్త చల్లబడ్డాక ఆలోచిస్తే, ఆ పొలాన్ని కాపలాకాసే అందమైన అమ్మాయికి ఏ అపకారం జరక్కుండా ఆ పంట తగలబెట్టాలి సుమా! అనేది హృదయం. ఇలా శృంగార వీరరసాలు కలగలసి దాశరథిలో పెల్లుబికేవి. 'అంగారం, శృంగారం దాశరథి రచనలో కలగలిసి వుంటాయి' అని అనడానకి ఇది నిదర్శనం. వాటికి తార్కాణం అగ్నిధార.

"జండా ఒక్కటె మూడు వన్నెలది, దేశంబొక్కటే భారతాఖండాసేతు హిమాచలోర్వర / కవీట్కాండమ్ములోనన్ రవీంద్రుం డొక్కండె కవీంద్రుడు / ఊర్జిత జగద్యుద్ధాలలో శాంతి కొదండోద్యద్విజయుండు / గాంధీ ఒకడే, తల్లీ, మహాభారతీ" అన్న పద్యం దాశరథి జాతీయ భావనను వ్యక్తపరుస్తుంది. 'జయభారతీ' కవితలో గాంధీని, రవీంద్రనాథ్ ఠగూర్ ని కీర్తస్తూ, 'రవీంద్రు డొక్కడే కవీంద్రుడు, గాంధీ ఒకడే తల్లీ మహాభారతీ' అంటాడు. "నలుబది కోట్ల భారత జనమ్ముల వందల యేండ్ల


Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.02.131.4

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:2(6), February: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2022
Publication Date:10th March 2022
Publisher: Sucharitha Publication, India

బంధనమ్ములు సడలించినావు..." అనే పద్యంలో గాంధీజీ మరణ వార్త విని ఆవేదనతో, దుఃఖంతో రాశాడు దాశరథి. అతని దేశభక్తికి ఈ పద్యాలు నిదర్శనం.

''భూమి కన్నను ఒరిమి కల్గిన / పుణ్యహృదయ మాతల్లి'' (1966). ఇక్కడ 'మాతల్లి' దుర్గకు పర్యాయపదమైన భారతమాత. నిజాము సెంట్రల్ జైలును వర్ణించిన సందర్భంలో ''ఇచట శివాజి వాజి యొనరించిన హేషలు నేటికిన్ గుహ్ / నిచయములందు లిపయనించుటలో వినిపించు'' అంటూ శివాజిని స్మరిస్తాడు. ''దిగిపొమ్మని జగత్తంత / నగారాలు కొడుతున్నది / దిగిపోవోయ్ తెగిపోవోయ్ / తెగిపోవోయ్ దిగిపోవోయ్ / ఇదేమాట ఇదేమాల / పదే పదే అనేస్తాను.''

ఈతరంలో, తరతరాలుగా అడుగడుగునా, మూలమూలలా పేరుకున్న నిజాం రాజు బూజు. దాన్ని తుడిచే బూజు కర్రే నా పద్యం. తీసుకోండి, తుడిచి పారెయ్యండి ఆ బూజును అని పిలుపిచ్చాడు దాశరథి. అడవులను, కీకారణ్యాలను చదునుచేసి, బంగారు పంటలు పండించి, నవాబు భోషాణాలను బంగారంతో నింపిన రైతుకే ఈ తెలంగాణా దక్కాలని కోరుకుంటాడు. ముసలి నక్కకు రాచరికం దక్కునే అని ధిక్కరిస్తాడు. 'నరకమైన విషాద మానవుడు వీడు / లోకంలోని రాజులందరిలోకీ రాక్షసుడైన / వాడు వీడు' అంటూ ఆ క్రూరత్వాన్ని, ఎండ తీక్షణతను, దుర్మార్గులైన, కఠిన హృదయులైన రాజులతో పోలుస్తాడు. ప్రకృతి, రుతువులు ఎక్కడైనా ఒక్కటే, కానీ జైలు జీవితం గడిపేవాడి మానసిక స్థితికి కవి అద్దం పడతాడు. జైలు జీవితం గడిపేవాడికి ఏ ప్రకృతీ లేదు, ఏ భావన లేదు, ఏ అనుభూతి లేని దుఃఖమయ జీవితమని అంటాడు దాశరథి. మహాలేఖిని – ఒక కవి కలాన్ని కవి అద్భుతంగా వర్ణించాడు. కొండల నుంచి ప్రవహించే ఒక సెలయేరు కవి కలం. ప్రవహించే సెలయేటితో కాలాన్ని వర్ణించడం ఒక కొత్త ఊహ. కవి మనసులో కలిగే భావాలు, ఊహలు కొండల మధ్య నుంచి స్వేచ్ఛగా ప్రవహిస్తాయని, అడ్డాలను తొలగించుకుంటూ వస్తాయనే భావన అతి సహజం.

శిల్పి – కవితలో శిల్పి హృదయాన్ని ఆవిష్కరిస్తాడు. శిల్పి చేతిలోని ఉలిని చూడగానే, రాయి కరిగి నీరై పారుతుంది. మెత్తని వెన్నముద్దలా రాయి కరిగిపోతుందట. కవి తన భావాలను ఎంత లోతుగా కవితలో పలికిస్తాడో, అంత లోతైన భావాన్ని శిలలో పలికిస్తాడు శిల్పి. తన ఉలితో అమృతాన్ని చల్లి రాతికి జీవం పోస్తాడు శిల్పి. శిల్పులు బ్రహ్మతో సమానమైనవారని కవి భావన. ఆకారమేలేని శిల శిల్పి వల్ల బొమ్మగా మారుతుంది. స్త్రీ వంటి సౌందర్య రూపాన్ని వహించి ప్రేమను పుట్టిస్తుంది. శిల్పి చేయి పడిన ప్రతి శిల ఒక స్త్రీగా మారుతుంది.

నిజామాబాద్ జైల్లో 1948 జనవరి 11వ తేదీ రాత్రి రజాకార్లు గుంపులుగా జైల్లో ప్రవేశించి కత్తులతో, కర్రలతో, ఇనుప సీకులతో ఖైదీలపై దాడి చేయడాన్ని వర్ణించాడు. 'జ్వాలాతోరణమాల' అనే సమాసం జైల్లోని తెలంగాణ వీర ఖైదీలకు సంకేతం. ఆ రాత్రి ఖైదీలు నిద్రలో ఉండడాన్ని ఇలా వర్ణించాడు. వసంతంలో ఇప్పపూల కల్లు తాగి మత్తెక్కిన తుమ్మెదలలాగా ఉన్నారని చెప్పాడు. ఖైదీల నిద్ర సుఖాన్ని ధ్వంసం చేసే అగ్నిపుంజం లాంటి మృత్యు జ్వాలల లాంటి రజాకర్ల దాడులని వర్ణించాడు. నిజాం వ్యతిరేక పోరాటంలో జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలపై కూడా రజాకారులు దౌర్జన్యాలు చేశారని ఈ పద్యంలో దాశరథి వివరించాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:2(6), February: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2022
Publication Date:10th March 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.02.131.4

"ఒక కాలమున.... " నిజామాబాదు సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు దాశరథి రాసిన పద్యం ఇది. ఇందులో జైలు చరిత్రను చెబుతూ ఒక కాలంలో ఈ జైలు దేవాలయంగా ఉండేదని, ఆ తర్వాత కాలంలో కోటగా మారిపోయిందని, ఈనాడేమో జైలుగా కనిపిస్తున్నదని చెబుతాడు. ఇకముందు కాలంలో ఈ జైలు ఏ రూపం ధరిస్తుందో అని సందేహాన్ని వెలిబుచ్చుతూ, రాబోయే కాలంలో కల్పవృక్షమై సరస్వతి మందిరం అవుతుందని ఆశిస్తూ, నేటి ఖైదీలే ఆ విద్యాలయాలను పాలిస్తారని చెప్పాడు.

'ఉస్సురనదవు' పద్యంలో కూలిదానికి మంచి రోజులు వస్తాయని చెబుతూ, ఆమె కొరకు తను కలంలో సిరా ఇంకేదాకా కావ్యాలు రాస్తానంటాడు. కలలో సిరా ఇంకిపోతే ఊరుకోను. దానిలో తన రక్తం పోసి రాస్తానంటాడు దాశరథి. "అరుణ తరుణాక్షరాల పద్యాలు కూర్చి / ఆకలికి మాడిపోయే నీ కొరకై" అని చెబుతాడు. శ్రామిక కార్మిక పక్షం వహించి వారి అభ్యుదయం కొరకు పరితపించి, వారిని చైతన్యపరిచాడు దాశరథి.

"క్షోభంలోంచి రాస్తుంటాను. క్షోభం లేనిది రాయలేను; అది నాకు వరం" అంటాడు దాశరథి. "నాదొక వెర్రి; త్రాగుడున నాడును వీడును అమ్ముకున్న...." అనే పద్యంలో కవిత్వం కొరకు సర్వం కోల్పోయి రాత్రి పగలనక మధుర కావ్య జగత్తును సృష్టించాను. రాయకుండా ఉండలేను. ఏదో అంతులేని వేదన నా హృదయంలో కలతను రేపుతుంటుంది. దానికి కారణం తెలియదు అంటాడు దశరథి. ఆవేశం, ఉద్రేకం, అధర్మ ప్రతిఘటన దాశరథి జీవ లక్షణాలు. నిజాం అన్యాయాలకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాడు దాశరథి.

"పటు బాహాబలురైన ఆంధ్రుల గత ప్రాశస్త్యముల్..." అనే పద్యంలో గత వైభవ స్మరణం వల్లగాక ప్రజల సమస్యలను పరిష్కరించడం వల్లనే తెలుగుజాతికి అభ్యుదయం కలుగుతుందని ప్రబోధించాడు దాశరథి. గతాన్ని నిరసిస్తూ, అభ్యుదయాన్ని ఆశించిన అచ్చమైన అభ్యుదయ కవి దాశరథి అని చెప్పవచ్చు.

ముగింపు

ఈ కావ్యంలో నిజాం అరాచక పాలనకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలేకాక, ప్రకృతికి సంబంధించిన, సమాజం గురించిన, జీవితానికి సంబంధించిన అన్ని కోణాలు ఉంటాయి. ఇందులో ఒక చైతన్యం, ప్రకృతి ఆరాధన, ప్రణయం మొదలైన భావాలన్నీ కలగలసి ఉన్నాయి. దాశరథి అంటే తెలంగాణ, తెలంగాణ అంటే దాశరథి. ఆయన కవితా వస్తువు తెలంగాణ. తెలంగాణ ఆయన ప్రాణం. తెలంగాణ ఆయన గానం. తెలంగాణను ఆయన కవిత్వం నుండి విడదీయలేం.

ఆధార గ్రంథ సూచి

1. నాగయ్య, జి. డాక్టర్ (1983), తెలుగు సాహిత్య సమీక్ష, నవ్య పరిశోధకా ప్రచురణలు, తిరుపతి.
2. దాశరథి(1977), దాశరథి కవిత, మహాంధ్ర ప్రచురణలు.
3. శ్రీనివాసాచార్య తిరుమల డాక్టర్ (2014), దాశరథి కవితావైభవం, యువభారతి, హైదరాబాద్.
4. మహాకవి దాశరథి (2014), సాహిత్య సమాలోచన, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్.